# కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలిపిన మద్దెల

**శామ్, జనవరి19(కెరటం ప్రతినిధి)**

నూతన కలెక్టరేట్ భవన సముదాయాల్లోనికి ప్రవేశించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ అనుదీప్‌కి ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ బృందం శుభాకాంక్షలు తెలిపి అభినందించింది. ఇటీవల తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ స్వయంగా ప్రారంభించిన నూతన కలెక్టరేట్ భవనాల సముదాయం లోనికి విధి నిర్వహణలో ప్రవేశించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్‌ని అభ్యుదయ కళాసేవ సమితి జిల్లా అధ్యక్షులు, కవి, సినీ గీత రచయిత గాయకులు, సమాజసేవకులు, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్ ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ తన మిత్ర బృందంతో కలిసి గురువారం సాయంత్రం కలెక్టర్‌కి పూల బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ఈ సందర్భంగా ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ మాట్లాడుతూ అంకితభావం కృషి దీక్షా దక్షితలు మరియు కఠోర పరిశ్రమతో అనుదీప్ చిన్న వయసులోనే ఈ సమాజానికి ప్రజలకు విశిష్టమైన సేవలందించే ఉన్నతమైన హోదా కలిగిన కలెక్టర్‌గా రావడం అందులో సివిల్స్‌లో టాపర్‌గా నిలవడం మన జిల్లా వాసుల అదృష్టమని, అట్టడుగున ఉన్న ప్రాంతాలలోని ప్రజల కష్టసుఖాలను తెలుసుకుంటూ మారుమూల ప్రాంత ప్రజలకు కూడా తమ నిరంతర కృషితో సేవలందిస్తూ అటు అధికారులను ఇటు ప్రజాప్రతినిధులను సమన్వయం చేస్తూ అన్ని వర్గాల ప్రజల మన్ననలు పొందుతూ విశిష్టమైన సేవలందిస్తున్న అనుదీప్ ఎంతైనా అభినందనీయులని, వారికి విధి నిర్వహణలో కావలసిన శక్తి సామర్థ్యాలను ఆరోగ్యాన్ని ఆనందాన్ని ఆ దేవాది దేవుడు కలగజేయాలని ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ ఆకాంక్షించారు. అన్ని జిల్లా అధికారుల కార్యాలయాలన్నిటిని ఒకచోట నిర్మించి ప్రజలకు సౌలభ్యాన్ని కలిగించిన ఈ నూతన కలెక్టరేట్ మరియు జిల్లా అధికారుల కార్యాలయాల భవనాల సముదాయం ఒక అద్భుతమైన ప్రక్రియగా ఆచార్య డాక్టర్ మద్దెల అభివర్ణించారు ఈ భవన సముదాయం త్వరితగతిన పూర్తి కావడానికి విశేష కృషి జరిపిన అనుదీప్‌ని వారి సిబ్బందిని ఆచార్య డాక్టర్ మధ్యలో శివకుమార్ ఈ సందర్భంగా అభినందించారు. ఈ అభినందన కార్యక్రమంలో ఆచార్య డాక్టర్ మద్దెల వెంట దైవజనులు పాస్టర్ ఆశీర్వాదం పాస్టర్ సూరిబాబు క్రీస్తు సువార్తికులు కే దాసి పీటర్ బాబు, సంఘ ప్రధాన కార్యదర్శి అపరబాలు అల్లి శంకర్ సంఘ గౌరవ అధ్యక్షులు సినీ నటులు తాండూర్ ధనరాజ్ సంఘ జిల్లా ఆర్గనైజర్ స్టీవెన్ లాజరస్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.












## కంటి వెలుగు
## ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి
### జెడ్పి సీఈవో విద్యులత

**శామ్, జనవరి19(కెరటం ప్రతినిధి)**

అశ్వరావుపేట నియోజకవర్గ చంద్రుగొండ మండలం చంద్రుగొండ రైతు వేదికలో రెండో విడత కంటి వెలుగు ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఎంపీపీ బానోత్ పార్వతి, జెడ్పీటీసీ కొనకళ్ళ వెంకటరెడ్డి, జడ్పి కోఆప్షన్ సభ్యులు సయ్యద్ రసూల్, వైస్ ఎంపీపీ నరుకుల్ల సత్యనారాయణ, స్పెషల్ ఆఫీసర్ సంజీవరావు, ఎంఆర్‌వో, ఎంపీడీవో, డాక్టర్ తనుజ, ఈవోఆర్డీ తులసీరామ్, ఉపేందర్, బీఆర్ఎస్ పార్టీ మండల సెక్రెటరీ ఉప్పతల ఏడుకొండలు, బీఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు భూపతి శ్రీనివాసరావు, మండల నాయకులు భూపతి రమేష్ మాజీ ఎంపీటీసీ చాపల మడుగు లక్ష్మణ్, మైనార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ యూసుఫ్ మియా, ఎండీ ఇమామ్, గ్రామ శాఖ అధ్యక్షులు కళ్లెం వెంకటేశ్వర్లు, ఉద్యమ నాయకులు ఎస్‌కే.అబ్బా సలి, మైనార్టీ మండల నాయకులు ఎండి బోలె, కంటి వెలుగు సిబ్బంది, చంద్రుగొండ హాస్పటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## అశోక్ మృతిపట్ల సిపిఐ
## రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సంతాపం

**శామ్, జనవరి19(కెరటం ప్రతినిధి)**

కూరగాయల హోల్ సేల్ వ్యాపారి, కొత్తగూడెం పట్టణం, 28వ వార్డు, నెహ్రూబస్తికి చెందిన సిపిఐ, ఏఐటియుసి సీనియర్ సభ్యులు పొన్నం అశోక్ (56) కిడ్నీ సంబంధిత వ్యాధితో మృతిచెందారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జిల్లా కార్యదర్శి ఎస్.కె.సాబీర్ పాషా, సిపిఐ జిల్లా నాయకులు వై.శ్రీనివాసరెడ్డి, గెద్దాడు నగేష్ తదితరులు గురువారం అశోక్ స్వగృహంలో మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ కూరగాయల హోల్సేల్ వ్యాపారాన్ని తన కుటుంబ జీవనంకోసమే కాకుండా తన వ్యాపారం ద్వారా పలువురికి ఉపాధి కల్పించాడని, వ్యాపార రంగంలో పలువురు యువకులకు మెలుకువలు నేర్పి ఉపాది కల్పించారని కొనియాడారు. సిపిఐ, ఏఐటియుసి సీనియర్ సభ్యుడిగా కార్మిక, ప్రజా ఉద్యమాల్లో చురుకైన పాత్ర పోషించిన అశోక్ ఆకస్మీక మరణం బాదాకరమని, ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం జరిగిన అంతిమ యాత్రలో నాయకులు పాల్గొన్నారు.

